451) గుండక్రియ

ప॥ కలుగుట గలిగిననాడే నే ఘనపాపములకు దొలంగీనా।
యెలమి నే నిపుడే యెరిగితిని యిన్నాళ్ళీమతి లేదు॥

చ॥ జనియించిననే నిట మునుపు సకలయోనిగతజన్మములు।
కనుగొని యనె నే సారెకు బలుమరు ఘనవర్ణాశ్రమధర్మములు।
అనుభవించిననే సకలార్థంబులు అయిహికవిషయము లన్నియును।
మనసున వాకున శ్రీహరి నొకని నే మఱచియు దలచుట లేదు॥

చ॥ తిరిగిననే నే నాసలకొరకును దిక్కులన్నియును నేను।
యిరవుగ తొల్లియు నెఱిగిననే యీసంసారపుసుఖము లివి।
పొరలిననే నే గామినీజనులపొందులసుఖములభోగములు।
యెరపులదొకటే శ్రీహరిదాస్యం బిది గతియని యెరుగుటలేదు॥

చ॥ గడియించిననే నే బూర్వకాలమున ఘనమగుసంపద లిన్నియును।
నొడిగిననే నే శబ్దజాలములు నోర గొలదులివి యిన్నియును।
తడబడి నే నిటు సకలలోపాయపుధర్మము లిన్నియు జూచితిని।
యెడపక శ్రీవేంకటేశ్వరు శరణ బిటువలె జేరుటలేదు॥